జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం. 1, జులై 2024 9 పేజీలు

## కాగజ్ నగర్ సూపర్ ఫాస్ట్ రైలు నెల రోజులు రద్దు



**జమ్మికుంట, జూన్30( ప్రజా జ్యోతి):** కాజీపేట నుండి బల్లర్ష వరకు మూడో లైన్ నిర్మాణ పనుల కారణంగా కాజిపేట-బల్లార్షా మధ్య నడిచే కాగజ్ నగర్ సూపర్ ఫాస్ట్ రైలును జులై 1 నుంచి 31 వరకు రద్దు చేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. అలాగే సిర్పూర్ కాగజ్ నగర్-కరీంనగర్ ప్యాసింజర్ రైలు కూడా రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించగలరని రైల్వే అధికారులు కోరారు

# ఉచిత గ్యాస్ కనెక్షన్‌కు మరో అవకాశం



**శంకరపట్నం, జూన్ 30 (ప్రజా జ్యోతి)**

కేంద్రంలో బిజెపి మూడవసారి అధికారంలోకి వచ్చాక. ఉచిత గ్యాస్ కనెక్షన్ పొందేందుకు మరో అవకాశం. 2వ దశ దరఖాస్తు సమర్పణ ప్రారంభమైంది. ఈ పథకం సదుపాయం చిన్న గ్రామాల్లో కూడా అందుబాటులో ఉండాలన్నది కేంద్ర ప్రభుత్వ లక్ష్యం, ఉజ్వల యోజన ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్‌తో పాటు ప్రతి నెల గ్యాస్ సిలిండర్ పొందేందుకు సబ్సిడీ ఇవ్వబడుతుంది. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన ఇది కేంద్ర ప్రభుత్వ పథకం. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు అతి తక్కువ ధరకు వంటగ్యాస్ సరఫరా చేయడం ఈ పథకం లక్ష్యం. మే 1, 2016న ఈ పథకాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ పథకం ఇప్పుడు ఉజ్వల యోజన 2.0గా పేరు మార్చబడింది.



**2వ దశ దరఖాస్తు సమర్పణ ప్రారంభమైంది**



3లో..

# నిబంధనలకు విరుద్ధంగా ఎం.ఆర్ గార్డెన్, ఆర్.ఆర్ ఫంక్షన్ హాల్





- సౌండ్ పొల్యూషన్ తో ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు
- వాహనాల రద్దీతో ఇబ్బంది
- అసలే పార్కింగ్ స్థలం లేని ఎం.ఆర్ గార్డెన్,ఆర్,ఆర్ ఫంక్షన్ హాల్
- వాహనం తగిలి చిన్నారి మృతి మరొక మహిళ మంచానికే

**కోరుట్ల జూన్ 30 (ప్రజాజ్యోతి):** నిబంధనలకు విరుద్ధంగా కోరుట్ల పట్టణంలోని అల్లమియా గుట్ట ప్రాంతంలో ఎం.ఆర్ గార్డెన్, ఆర్,ఆర్ ఫంక్షన్ హాల్ నిర్వాహకులు అనేక శుభకార్యాలు జరిపిస్తున్నారని, దానివల్ల సౌండ్ పొల్యూషన్ తో ఆ కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్నారు. అలాగే అక్కడ ఏలాంటి పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేయకపోవడంతో అస్తవ్యస్తంగా వాహనాలు పార్కింగ్ చేస్తూ కాలనీవాసులకు ఇబ్బందిగా ఉందని పేర్కొన్నారు. గ్రామానికి కొద్దిగా దూరంలో ఫంక్షన్ హాల్ అని నిర్మించుకొని సౌండ్ పొల్యూషన్ అలాగే వాహనాలు ఆపుకోవడానికి నిర్దిష్టమైన పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేసుకున్న తర్వాతే ఫంక్షన్ హాల్ కి పర్మిషన్ ఇవ్వాల్సి ఉంటుంది.

2లో..

# నిబంధనలకు విరుద్ధంగా ఎం.ఆర్ గార్డెన్, ఆర్. ఆర్ ఫంక్షన్ హాల్





మొదటి పేజీ తరువాయి

కానీ అప్పుడు విధులలో ఉన్న అధికారులు అవన్నీ పట్టించుకోక ఎంఆర్ గార్డెన్,ఆర్,ఆర్ ఫంక్షన్ హాల్ లకి పర్మిషన్ ఇచ్చి తమను ఇప్పుడు ఇబ్బందులకు గురి చేస్తున్నారని కాలనీవాసులు వాపోతున్నారు. రాత్రి సమయంలోనైతే కాలనీవాసులకి సౌండ్ పొల్యూషన్ తో నిద్రను కూడా దూరం చేస్తున్నారని అలాగే కాలనీలో ఎంతోమంది వృద్ధులు ఉన్నారని ఫంక్షన్ హాల్ ల లో పెట్టే డిజె సౌండ్ లతో గుండెపోటు వచ్చే ప్రమాదం ఉందంటున్నారు. గతంలో పార్కింగ్ స్థలం లేకపోవడంతో ఒక్క మహిళకి ద్విచక్ర వాహనం తగిలి మంచానికే పరిమితమైంది ఘటన మరువక ముందే మరో  చిన్నారి ఆ వైపు వెళ్తుండగా వాహనాని ఢీకొని మృతి చెందిన  ఇలా ఎన్నో సమస్యలతో సతమతమవుతున్న కాలనీవాసులు ఎంఆర్ గార్డెన్ ,ఆర్,ఆర్ ఫంక్షన్  హాల్ లపై తమ ప్రాంతం నుండి తీసివేసి వేరే చోట పెట్టుకోవాలని ఆ కాలనీవాసులు తెలిపారు. కాగా 21 వార్డ్ కౌన్సిలర్ అన్వర్ ఎంఆర్ గార్డెన్, ఆర్,ఆర్ ఫంక్షన్ హాల్ లకు ఎలాంటి పార్కింగ్ లేదని వాహనాలను అస్తవ్యస్తంగా రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ చేస్తూ ఇబ్బందికి గురి చేస్తున్నారని అలాగే సౌండ్ పొల్యూషన్ తో కాలనీవాసులు ఇబ్బందులకు గురి వుతున్నారని మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.



అల్లమియా గుట్ట కాలనీవాసులకి ఇబ్బందిగా ఎం.ఆర్ గార్డెన్, ఆర్,ఆర్ ఫంక్షన్ హాల్ అల్లమియా గుట్ట ప్రాంతంలో ఉన్న ఎంఆర్ గార్డెన్, ఆర్,ఆర్ ఫంక్షన్ హాల్ కాలనీవాసులకు ఇబ్బందిగా ఉంది. నిబంధనలకు విరుద్ధంగా ఫంక్షన్ హాల్ ని నడిపిస్తూ సౌండ్ పొల్యూషన్ తో ఇబ్బంది కలిగిస్తున్నారు. ఫంక్షన్ హాల్ లకు పార్కింగ్ స్థలం లేకపోవడంతో అస్తవ్యస్తంగా వాహనాలు నిలిపివేస్తూ పక్కనుండి వెళ్ళండి అంటూ హుకుం జారీ చేస్తున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోని ఎం ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ ని బంధనల ప్రకారంగా నడిపేలా చూడాలని లేనియెడల జిల్లా స్థాయి అధికారుల వరకు తీసుకువెళ్తాం.

# మ్యాన్ ఆఫ్ తెలంగాణ గా సింగరేణి సీఎండీ

### గ్రీన్ మ్యాపుల్ సంస్థ ద్వారా అవార్డు అందుకున్న బలరాం

**గోదావరిఖని , జూన్ 30, (ప్రజాజ్యోతి):**

ట్రీ మ్యాన్ ఆఫ్ తెలంగాణ అవార్డుకు సింగరేణి సీఎండీ ఎం.బలరాం ఎంపికయ్యారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు వేలాది మొక్కలు నాటిన బలరాంను గ్రీన్ మ్యాపుల్ ఫౌండేషన్ ఎవడుకు ఎంపిక చేసింది.స్వయంగా 18 వేలకు పైగా మొక్కలు  నాటి..  6 జిల్లాల్లో 35 చిన్న అడవులను సృష్టించినందుకు సింగరేణి సంస్థను పర్యావరణ హిత సంస్థగా మార్చడమే కాకుండా  అందరిలోనూ పర్యావరణ స్ఫూర్తిని పెంచేందుకు తానే స్వయంగా 18 వేలకు పైగా మొక్కలు నాటి, తెలంగాణలోని 6 జిల్లాల్లో 35 చిన్న అడవులను(మినీ ఫారెస్ట్స్) సృష్టించినందుకు  గుర్తింపుగా సింగరేణి ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరామ్ కు గ్రీన్ మ్యాపుల్ ఫౌండేషన్ వారు ట్రీ మాన్ ఆఫ్ తెలంగాణ అనే ప్రతిష్టాత్మక అవార్డును ప్రదానం చేశారు.శనివారం రాత్రి హైదరాబాద్ లో నిర్వహించిన గ్రీన్ మ్యాపుల్ ఫౌండేషన్ -2024 అవార్డుల ప్రదానోత్సవంలో ఆ సంస్థ ఎండీ అశుతోష్ వర్మ, ఎన్టీపీసీ, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ఉన్నతాధికారులు సింగరేణి సీఎండి ఎన్.బలరామ్ కు ఈ అవార్డును  అందజేశారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎన్.బలరామ్  ఇప్పటికే స్వయంగా 18వేలకు పైగా మొక్కలు నాటారని, సింగరేణి సంస్థ కూడా ఆరు కోట్లకు పైగా మొక్కలు నాటి పర్యావరణానికి మేలు చేస్తున్న సంస్థల్లో అగ్రగామి గా నిలిచిందని పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణ కోసం ఒక్కడే 18 వేల మొక్కలు నాటారని , 6 జిల్లాల్లో 35 చిన్న అడవులుగా( మినీ ఫారెస్ట్స్ ) సృష్టించడం దేశంలోనే అత్యంత అరుదని కొనియాడారు.అనంతరం ఎన్.బలరామ్ మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి చేస్తున్న తమ సంస్థ నిబంధనల ప్రకారం పచ్చదనాన్ని కాపాడడంతో పాటు స్వచ్ఛందంగా కూడా పర్యావరణ పరిరక్షణకు  అనేక కార్యక్రమాలు చేపడుతోందని, సింగరేణి వ్యాప్తంగా 6 కోట్లకు పైగా మొక్కలు నాటినట్లు చెప్పారు.సింగరేణి చేస్తున్న పర్యావరణ




హిత చర్యలకు గుర్తింపుగా 2021-22వ సంవత్సరంలో కార్బన్ న్యూట్రాలిటీ కంపెనీగా సీఎం పి డి ఐ  గుర్తించిందని పేర్కొన్నారు.ప్రతీ అడుగు పచ్చదనం అన్న నినాదంతో సింగరేణిలో మొక్కలు నాటే యజ్ఞాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా ఎక్కడ ఖాళీ స్థలం కనిపించినా మొక్కలు నాటాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించారు. ఈ ఏడాది వన మహోత్సవంలో మరో 2 వేల మొక్కలు నాటాలని వ్యక్తిగత లక్ష్యాన్ని పెట్టుకున్నట్లు వివరించారు. దీంతో 20 వేల మొక్కలు నాటినట్లు అవుతుందన్నారు. కంపెనీలో ఈ ఏడాది 40 లక్షల మొక్కలు  నాటేందుకు సిద్ధమైనట్లు తెలిపారు.పిల్లల్లో చిన్నతనం నుంచే పర్యావరణ స్ఫూర్తిని పెంచేందుకు వీలుగా సింగరేణి పాఠశాలల్లో పర్యావరణ సిలబస్ ను బోధిస్తున్నామని.. ప్రతీ క్లాస్ లోనూ గ్రీన్ కెప్టెన్లను నియమించి పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందిస్తున్నట్లు చెప్పారు.తనకు అవార్డును ప్రకటించిన నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో ఎన్టీపీసీ, ఆయిల్ ఇండియా తదితర కంపెనీల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జిల్లా మత్స్య పారిశ్రామిక చైర్మన్ పిట్టల రవీందర్ కి సన్మానం

- మత్స్య పరిశ్రమ బలోపేతం చేయాలి
- కేడీసీసీ బ్యాంకు జిల్లా వైస్ చైర్మన్ పింగళి రమేష్

**జమ్మికుంట, జూన్29( ప్రజా జ్యోతి):** కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల మల్లేష్ అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశం కు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఛైర్మెన్ గా ఎన్నికైన పిట్టల రవీందర్ ని బండ ప్రకాష్ తో కలిసి కేడీసీసీ బ్యాంకు జిల్లా వైస్ చైర్మన్ పింగళి రమేష్ పూల బొకే ఇచ్చి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా పింగిలి రమేష్ మాట్లాడుతూ మత్స్య శాఖ సహకార సంఘాల అన్నింటికీ జిల్లా స్థాయిలో బాధ్యత రావడం అనేది గొప్ప విషయం అని అన్నారు.. జిల్లాలో ఉన్నటువంటి అన్ని మత్స్య సహకార సంఘాల బలోపేతానికి అందరం కలిసి కట్టుగా కృషి చేయాలన్నారు.. మత్స్య పరిశ్రమ అభివృద్ధి




పథంలో  సాగే విధంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువత అధ్యక్షులు పండుగ బాలు,ముదిరాజ్ మహాసభ హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు  జెకే,జవ్వాజి చిరంజీవి, సురేష్ ప్రశాంత్, చరణ్, బుమేష్ తదితరులు పాల్గొన్నారు.

### కార్మిక సంక్షేమం కోసం పరితపించిన

# మహానేత భాస్కర్ రావు

**సి పి ఐ**




**గోదావరిఖని , జూన్ 30, (ప్రజాజ్యోతి)**

కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం పరితపించిన మహానేత ఎఐటియుసి నాయకులు భాస్కర్ రావు అని పలువురు ఏఐటియుసి, సిపిఐ నాయకులు అన్నారు.  ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో దివంగత ఏఐటియుసి నేత మాదిరెడ్డి భాస్కర్ రావు 33 వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, సిపిఐ నగర కార్యదర్శి కే.కనకరాజు మాట్లాడుతూ గోదావరిఖని ప్రాంతంలో సింగరేణి బొగ్గు గనులు ఏర్పడిన తర్వాత కార్మిక వర్గానికి సేవ చేయడానికి 1963 లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గా ఉన్న బి.విటల్ రావు భాస్కర్ రావు ను కొత్తగూడెం నుంచి ఒక టైపు మిషన్ ఇచ్చి గోదావరిఖని కి పంపించారని , భాస్కర్ రావు గోదావరిఖని రాంనగర్ లో ఒక గుడిసెలో నివాసం ఉంటూ, సూపర్ బజార్ దగ్గర లో యూనియన్ ఆఫీసు ను ఏర్పాటు చేసి, కార్మికుల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమం కోసం కృషి చేస్తూ సేవలందించారని,ఎన్నో  ఒడిదుడుకులను  అధిగమించి ఏఐటియుసి తో పాటు సిపిఐ పార్టీ ని బలోపేతం చేశారన్నారు. ఎంతో మంది నాయకుల ను తయారు చేశాడని . గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతానికి మొదటి తరం నేత  భాస్కర్ రావు అని వారు పేర్కొన్నారు. ఆనాడు గోదావరిఖని లో కార్మికులు ఉండె బస్తీలకు పేర్లు పెట్టి, కార్మికుల కుటుంబాలకు విద్యా, వైద్యం, రోడ్లు , తాగు నీటి వసతి, విద్యుత్ తదితర సౌకర్యాలను ఏర్పాటు కోసం సింగరేణి యాజమాన్యం తో మాట్లాడి ఏర్పాటు చేయించిన ఘనత భాస్కర్ రావు కె దక్కుతుందన్నారు.అంతకు ముందు జి.ఎం.ఆఫీస్ చౌరస్తా వద్ద ఉన్న భాస్కర్ రావు విగ్రహానికి, భాస్కర్ రావు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ప్రజా నాట్య మండలి కళాకారులు ఎజ్జ రాజయ్య, చీకటి అంజయ్య, వై.లెనిన్, రొంటాల లింగయ్య, సదా మల్లేశ్ తో పాటు కళాకారులు దయానర్సింగ్, కొప్పుల రాజనర్సు లు స్మృతి గీతాలు ఆలపించారు.ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం అధ్యక్షతన జరిగిన  ఈ కార్యక్రమంలో సిపిఐ, ఏఐటియుసి నాయకులు వేల్పుల నారాయణ, ఎం.శేష్ కుమార్, ఎం.శ్రీ దర్, బి.కనకయ్య, మద్దెల దినెష్ , ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్  పాల్గొన్నారు.

### టీ 20 గెలుపు...

# చిన్నారుల సంబరాలు

**రామగిరి, జూన్ 30 (ప్రజాజ్యోతి) :**

క్రికెట్ లో ప్రపంచ విశ్వ విజేతగా ఇండియా నిలవడం పట్ల రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో ఆదివారం చిన్నారులు సంబరాలు జరుపుకున్నారు. అండర్-14 ఎస్.జీ.ఎఫ్ కెప్టెన్ పల్లె.సాక్షిత్ రావు ఆధ్వర్యంలో చిన్నారులు కేక్ కట్ చేసారు. టీ-20 లో ప్రపంచ ఛాంపియన్ లు గా భారత్ నిల్వడం పట్ల టపకాయలు కాల్చి సంబరాలు చేసుకున్నారు.



# ఉచిత గ్యాస్ కనెక్షన్‌కు మరో అవకాశం




మొదటి పేజీ తరువాయి

**ఉచిత గ్యాస్ సిలిండర్ కోసం దరఖాస్తు...** ఈ పథకంలోని సౌకర్యాలు చిన్నచిన్న గ్రామాలకు కూడా అందాలనేది కేంద్ర ప్రభుత్వ ఉద్దేశమని, ఉజ్వల పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్‌తో పాటు ప్రతినెలా గ్యాస్ సిలిండర్ పొందేందుకు సబ్సిడీని కూడా అందజేస్తున్నారు. తద్వారా గ్రామాల్లో నివసించే ప్రజలకు మరింత సౌకర్యంగా ఉంటుంది. తద్వారా గ్రామంలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వంట చేసుకోవచ్చు. ఈ పథకం 2016లో అమలు చేయబడింది మరియు ఇప్పటికే 1 కోటి మందికి పైగా లబ్ధిదారులు ఈ పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్ కనెక్షన్‌ను పొందారు. ఇప్పుడు ఉజ్వల యోజన 2వ దశ ప్రక్రియ ప్రారంభమైంది మరియు ఈ పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్ పొందాలనుకునే వారందరూ ప్రభుత్వం నుండి అధికారిక సమాచారం పొందిన వెంటనే ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు.

**పి ఎం యు వై,పథకం యొక్క అర్హత...** ప్రధానమంత్రి ఉజ్వల యోజన 2వ దశకు దరఖాస్తు చేసుకోవడానికి మహిళలు మాత్రమే అర్హులు, మహిళా దరఖాస్తుదారు తప్పనిసరిగా భారతీయుడై ఉండాలి మరియు 18 సంవత్సరాల వయస్సు పూర్తి చేసి ఉండాలి. గ్రామం నుండి దరఖాస్తుదారుడి వార్షిక ఆదాయం రూ.లక్ష లోపు ఉండాలి. పట్టణాలు నుండి దరఖాస్తుదారుడి ఆదాయం 1 లక్ష రూపాయల లోపు ఉండాలి. దరఖాస్తుదారుని కుటుంబంలోని ఇతర సభ్యులు ఈ పథకం సదుపాయాన్ని పొంది ఉండకూడదు. ఈ పథకం కోసం అవసరమైన పత్రలు ఆధార్ కార్డు చిరునామా ప్రూఫ్ రేషన్ కార్డు బ్యాంక్ పాస్ బుక్ ఫోను నంబరు పాస్‌పోర్ట్ సైజు ఫోటో దరఖాస్తు ప్రక్రియ అధికారిక వెబ్‌సైట్. https://pmuy.gov.in/ సందర్శించండి హోమ్‌పేజీలో పీఎం ఉజ్వల యోజన 2.0 కోసం దరఖాస్తు ఎంపికను ఎంచుకోండి. ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ గురించి మొత్తం సమాచారం వస్తుంది. పేజీ దిగువన ఆన్‌లైన్ పోర్టల్ అనే ఆప్షన్ ఉంటుంది. దాన్ని ఎంచుకోండి. అక్కడ కనిపించే జాబితా నుండి గ్యాస్ కంపెనీని ఎంచుకోండి ఆపై మీ ఫోన్ నంబర్‌తో లాగిన్ చేయండి. అప్పుడు దరఖాస్తు ఫారమ్ వస్తుంది. అక్కడ అడిగిన మొత్తం సమాచారాన్ని సరిగ్గా పూరించండి. మొత్తం సమాచారం సరైనదేనని ధృవీకరించిన తర్వాత, దరఖాస్తు ఫారమ్ యొక్క ప్రింటవుట్ తీసుకోండి.

# టి 20 వరల్డ్ కప్ విజేత "భారత్" కు దక్కినందుకు అభినందనలు





**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**
నరాలు తేగే విధంగా శనివారం జరిగిన టి20 వరల్డ్ కప్ ఫైనల్ చాలా ఉత్కంఠగా కొనసాగిందని, చివరికి టీం ఇండియా చారిత్రాత్మక విజయం సాధించడం దేశానికే గర్వకారణమని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి, స్థానిక కొత్తపలిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో టీం ఇండియా చారిత్రాత్మక విజయం సాధించడం పట్ల ఏర్పాటుచేసినటువంటి విజయోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్కంఠభరితంగా కొనసాగిన మ్యాచ్ లో ప్రతి బాల్కి మ్యాచ్ మలుపు తిరిగిందని, భారత్ బౌలర్లు బుమ్రా, హార్థిక్ పాండ్య, అకర్ కీలక సమయలో వివిధ రకాలుగా బౌలింగ్ చేసి వికెట్లు తీసి భారత్ కు చారిత్రాత్మక విజయం అందించారని చెప్పారు. ఈ విజయం భారతదేశానికి అంకితం చేయడం చాలా ఆదర్శనీయమైని చెప్పారు. యావత్ భారతదేశం చాలా ఉద్వేగంగా, ఉత్సహాంగా మ్యాచ్ను తిలకించి భారత క్రికెటర్లలో నూతనోత్సహాం నింపారని చెప్పారు. రోహిత్ శర్మ చాలా చక్కటి ప్రణాళికలతో జట్టు సభ్యులను సమన్వయపరుస్తూ ప్రత్యర్థి జట్టు మీద పై చేయి సాధించడమే కాకుండా నియంత్రించడం చాలా స్ఫూర్తిదాయకమని చెప్పారు. ఏది ఏమైనప్పటికి జట్టు 17 సం.ల తరువాత కప్ గెలవడం భారతదేశ చరిత్రలో నూతనోధ్యాయమని తెలిపారు. అదే విధంగా టి20 ఫార్మాట్లో రెండు సార్లు వరల్డ్ కప్ గెలవడం, 50 ఓవర్ల ఫార్మాట్లో రెండు సార్లు జగ్గజేతగా నిలవడం యువతలో స్ఫూర్తినింపినట్లయినదని హర్షం వ్యక్తం చేశారు. దిగ్గజాల నుండి ఓనమాలు నేర్చుకొని విశ్వవిజేగా నిలవడం సువర్ణాధ్యామని హర్షం వ్యక్తం చేశారు. ఆనోందోత్సాహన్ని విద్యార్థులు కేక్ కట్ చేసుకొని రెట్టింపు చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ క్యాంపస్ల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. మ్యాచ్ అనంతరం విద్యార్థులు జయహో భారత్, జయహో భారత్ నినాదాలు చేసి వారి అభినందనలు తెలియచేశారు.

# విద్యను వ్యాపారం చేస్తున్న శ్రీ చైతన్య పాఠశాలపై అధికారులు చర్యలు తీసుకోవాలి

## ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్

**జగిత్యాల ప్రతినిధి : జూన్ 30 ( ప్రజాజ్యోతి ) :**
శ్రీ చైతన్య పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు అమ్ముతున్న ఎలాంటి అనుమతులు లేకుండా ఉన్నప్పటికీ స్పందించని విద్యాధికారులు ఫుడ్ పాయిజాన్ జరుగుతున్న అధికారులు స్పందించటం లేదని ఏబీవీపీ సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ అన్నారు. ఏబీవీపీ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో శ్రీ చైతన్య పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ మాట్లాడుతూ జగిత్యాల మండలం జాబితాపూర్ లో ఉన్నటువంటి శ్రీ చైతన్య పాఠశాలకు ఎలాంటి అనుమతులు లేకుండా నడుస్తూ ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తూ పాఠశాలలోనే పుస్తకాలు అమ్ముతూ పాఠశాల విద్యను పూర్తిగా వ్యాపారంగా మరుస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వసతులు లేని కారణంగా పాఠ్య పుస్తకాలు సకాలంలో అందని కారణంగా పేద మధ్య తరగతి విద్యార్థులు విద్యకు దూరంగా కావాల్సిన పరిస్థితి ఏర్పాడిందని అలాంటిది %ణజూూ% ప్రైవేట్ పాఠశాలలకు అమ్ముడుపోయి ప్రైవేట్ యాజమాన్యం ఇస్తున్నటువంటి సొమ్ముకు పుస్తకాలను అమ్ముకుంటున్నారని జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే జిల్లా విద్యాధికారి (%ణజూూ%) ని విధుల నుంచి తొలగించి చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని అలాగే శ్రీ చైతన్య పాఠశాలలకు గుర్తింపును రద్దుచేసి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. నిన్న శ్రీచైతన్య పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అవకాశం ఉండే విధంగా ఉన్న (పప్పు దినుసులు ఆహారం మొ) విద్యార్థులకు పెడుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని దీని మీద ఇప్పటివరకు అధికారులు స్పందించకపోవడానికి కారణాలు చెప్పాలని డిమాండ్ చేశారు.





# ప్రధాని మోదీ మన్ కి,బాత్ తిలకించిన కేంద్రమంత్రి బండి

**శంకరపట్నం, జూన్ 30 (ప్రజా జ్యోతి)**



ప్రధాని మోది మన్ కి బాత్ 111వ ఎడిషన్ ప్రోగ్రాంను తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో బిజెపి నాయకులతో కలిసి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదివారం తిలకించారు. కేంద్ర సహాయ మంత్రి హోదాలో మొదటి సారి తిమ్మాపూర్ మండలం కు విచ్చేసిన బండి సంజయ్ కుమార్ కు మండల అధ్యక్షుడు జగదీషా చారి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి. జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి,బీజేపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# మొక్కలు నాటడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలి

## బిజెపి జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మె రెడ్డి

**శంకరపట్నం, జూన్ 30 (ప్రజా జ్యోతి)**



డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి ఉత్సవాలలో భాగంగా ఆదివారం,శంకరపట్నం మండలంలోని గద్దపాక గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగినది ప్రతి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగినది శామ ప్రసాద్ ముఖర్జీ కాశ్మీర్ కోసం తన ప్రాణాలనే అర్పించిన మహా నాయకుడు అలాంటి నాయకుని జయంతి ఉత్సవాలలో మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని జిల్లా అధికార ప్రతినిధి బిజెపి అలివేలు ,సమ్మిరెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జ్ జిల్లా కార్యవర్గ సభ్యులు జంగా జైపాల్ బూత్ అధ్యక్షులు జంగా సతీష్ ఫుల్ కోట అనిల్ సీనియర్ నాయకులు రెడ్డి శ్రీనివాస్ రాచర్ల సుమన్ గౌతం వీరయ్య బూత్ కమిటీ సభ్యులు సూత్రాల సంపత్ పలివేన అంజి తదితరులు పాల్గొన్నారు.

# నేడు జగిత్యాలకు కెటీఆర్ రాక

## అధిక సంఖ్యలో బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొనాలి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు

జగిత్యాల ప్రతినిధి : జూన్ 30 ( ప్రజాజ్యోతి ) : జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో విద్యాసాగర్ రావు మాట్లాడుతూ రేపు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ( %ఖు=%) జగిత్యాల జిల్లా కేంద్రంలోని పద్మనాయక కళ్యాణ మండపానికి విచ్చేస్తున్న సందర్భంగా బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు రేపు ఉదయం 10.30 ని.ల వరకు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ , ఎమ్మెల్సీ ఎల్ రమణ , జెడ్పీ చైర్మన్ దావ వసంత, బిఆర్ఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.




# నేడు జాతీయ వైద్యుల దినోత్సవం

**వైద్య సేవలు ఎంతో గొప్పవి**
**సమాజంలో వైద్యులకి ప్రత్యేక గుర్తింపు**

**జమ్మికుంట, జూన్30( ప్రజా జ్యోతి):** వైద్యో నారాయణ హరి.. అంటే వైద్యులు దేవుళ్ళతో సమానం. ఇది అక్షర సత్యం. అందరికీ ఆరోగ్యం ముఖ్యం.అనారోగ్యపాలైన వారిని ఆరోగ్యంగా మార్చడం వైద్యుల విధి. ఎంతటి భయంకరమైన వ్యాధుల్లో నుంచైనా బయటికి తీసి ప్రాణాలు కాపాడతారు. మరణానికి చేరువైన వారిని తిరిగి పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేస్తారు వైద్యులు. అలాంటి వైద్యులు నిజంగా ఆ దేవుడితోనే సమానం.. అమ్మ మనకి జన్మనిస్తే.. ఏవైనా ఆరోగ్య సమస్యల నుంచి కాపాడి డాక్టర్స్ మనకి పునర్జన్మని ఇస్తారు. అలాంటి వైద్యులు మన జీవితాల్లో చాలా ముఖ్యం..ఏదైనా జ్వరం వస్తే డాక్టర్ దగ్గరికి పరుగెత్తుతాం, మరేదైనా ఆరోగ్య సమస్య అయినా ఆయన దగ్గరికే, యాక్సిడెంట్స్, ఏవైనా ప్రమాదాలు ఏ ఆరోగ్య సమస్యల నుంచైనా మనల్ని కాపాడతారు వైద్యులు. అందుకే వారికి సంఘంలో ఎక్కువ గౌరవం ఉంటుంది. 2019 లో కారోనా మహమ్మారి లాంటి విపత్కర పరిస్థితుల్లో వైద్యుల సేవలు మరువలేనివి. తమ ప్రాణాలను లెక్కచేయకుండా మరీ పేషెంట్స్ ప్రాణాలను కాపాడారు వైద్యులు.

**డాక్టర్స్ డే ఎందుకు జరుపుకుంటారు...?**

డాక్టర్స్ డే ప్రతి సంవత్సరం జూలై 1న జరుపుకుంటారు. పశ్చిమబెంగాల్ రెండో ముఖ్యమంత్రి అయిన డాక్టర్ బిధన్ చంద్ర రాయ్‌కి గౌరవార్థం ఈ రోజుని జరుపుకుంటారు. ఆయన 1882 జూలై 1న జన్మించి 1962 జూలై 1 న మరణించారు.డాక్టర్ బిధన్ చంద్ర రాయ్ తన సర్వీసుల్లో ఎంతో మంది పేదవారికి ఉచితంగా వైద్యం చేసేవారు. ఆయన చేసిన సేవలకు గానూ ఆయన పుట్టిన రోజున డాక్టర్స్ డే జరపుకుంటారు. ఆయన చేసిన సేవలకు గాను భారత్ రత్న కూడా లభించిది.ఈ డాక్టర్స్ డే రోజున వైద్యులకి గ్రీటింగ్ కార్డ్స్ పంపడం, చనిపోయ డాక్టర్స్‌కి పువ్వులు సమర్పించడం ఇలాంటివన్నీ చేస్తుంటారు.దీనిని మొదటగా 1991న జరుపుకున్నారు. అప్పట్నుంచి ప్రతి సంవత్సరం డాక్టర్ జరుపుకుంటారు.





# సివిల్ తగాదాల్లో కోనరావుపేట ఎస్.ఐ

**అక్రమ కేసుల పెడుతున్నాడు**
**జిల్లా ఎస్పీ న్యాయం చేయాలని వేడుకుంటున్న బాధిత రైతు**

**కోనరావుపేట జూన్ 30 (ప్రజా జ్యోతి):** ఇచ్చట భూ తగాదాలు సివిల్ మ్యాటర్లు పరిష్కరించబడవని బహిరంగంగానే పోలీస్ స్టేషన్లో అధికారులు సూచిక బోర్డులను ఏర్పాటు చేసినప్పటికీ ఆ నియమనిబంధనలేవి తనకు పట్టవన్నట్లుగా కోనరావుపేట మండల ఎస్.ఐ ఆంజనేయులు వ్యవహరిస్తున్నాడని, భూ తగదాలకు సంబంధించిన ఏదైనా ఫిర్యాదు తన వద్దకు వెళ్ళినప్పుడు రెవెన్యూ అధికారుల నుండి సూచనలు పొందకుండానే ఏకపక్షంగా వ్యవహరిస్తూ అక్రమ కేసులను పెడుతున్నాడని నిమ్మపల్లి గ్రామానికి చెందిన దర్ర మల్లయ్య అనే బాధిత రైతు తీవ్ర ఆవేదన చెందుతున్నాడు. బాధిత రైతు దర్ర మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం నిమ్మపల్లి గ్రామ సర్వేనెంబర్ 234 సర్వేనెంబర్ లో 8వ నెంబర్ పంట కాలువను అనుకొని తనకు నాలుగు ఎకరాలు సొంత వ్యవసాయ భూమి ఉందని, గతంలో తన పొలంలో నుండి కాల్వ వెళ్లడం ద్వారా కాల్వ పక్కనుండి పొలంలోకి వెళ్లడానికి కాలినడకన దారిని ఏర్పాటు చేసుకున్నాన్నని. ఇదే క్రమంలో తన క్రింద ఉన్న పొలాల వారు కూడా ఇదే కాలినడకన వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లేవారని తెలిపాడు.తను బతుకుదెరువు నిమిత్తం బయట దేశం వెళ్లడంతో కింద ఉన్న పొలాల రైతులు కాలినడకదారిని వెడల్పు చేసి వెళు తున్నారని అన్నాడు. తాను దేశం నుండి వచ్చిన తర్వాత తన పొలంలో నుండి త్రోవను ఎందుకు పెద్దదిగా చేశారని పలుమార్లు రైతులతో అడగగా వారు నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని, ఇంతకుముందు ఇదే విషయంలో వారితో చాలాసార్లు గొడవలు,పంచాయతీలు కూడా జరిగాయని, తిరిగి తన భూమిని చదును చేసుకొని వ్యవసాయానికి సిద్ధం చేసుకున్నని తెలిపాడు.నేను దారిని (త్రోవను) ధ్వంసం చేశానని కింద వైపు ఉన్న పొలాల రైతులు వారికి ఎలాంటి ఆధారాలు లేకున్నా తనపై కోనరావుపేట ఎస్సైకి ఫిర్యాదు చేయడంతో, ఇసుక అక్రమ రవాణా జరిపే వ్యక్తులతో డబ్బులు తీసుకొని తనపై కొనరావుపేట ఎస్సై ఆంజనేయులు నాలుగు సెక్షన్ల కింద అక్రమ కేసులు బనాయించారని వాపోయాడు. తన భూమికి సంబంధించిన అన్ని పత్రాలు ఇచ్చి తిరిగి తను కూడా ఫిర్యాదు చేసినప్పటికీ ఈ విషయంలో కనీసం రెవెన్యూ అధికారులను సంప్రదించకుండానే, నీవు అందులోకి వెళ్ళకూడదని భూమి నీదైనా ఆ రోడ్డు వారిదేనని దాన్ని నీవు చెడగొట్టావని అందుకే నీపై కేసులు పెట్టానని నీవు ఇంకోసారి ఆ యొక్క రోడ్డును దున్నుతే నిన్ను జైలుకు పంపిస్తానని ఎలాంటి ఆధారాలు లేని వారికి వంత పాడుతూ బెదిరిస్తున్నాడని తెలిపారు.తనకు జరిగిన అన్యాయాన్ని ఎవరికి చెప్పినా నీవు ఏమి సాధించేది ఏమి లేదని మర్యాదగా ఆ రోడ్డును వారిది వారికి ఇచ్చేయాలని బెదిరించాడని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఏది ఏమైనా సివిల్ విషయాలలో జోక్యం చేసుకుంటూ రైతులను ఇబ్బంది పెడుతున్న వివాదాలకు నిలయంగా మారిన ఎస్సై పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని తన భూమిపై న్యాయంగా విచారణ జరిపి తనది తనకు ఉండేటట్లు చూడాలని కోరుతున్నాడు. ఈ భూమిపై తను కోర్టు నుండి కూడా కేవీటి తీసుకున్నని, ఆదివారం రోజున కొందరు వ్యక్తులు తన పొలంలో మట్టిని అక్రమంగా తీసి ఎత్తుగా పోశారని ఈ విషయమై ఎస్సై ఆంజనేయులకు ఫిర్యాదు చేశానని అయినా కూడా నువ్వు ఏమి సాధించలేవని తిరిగి వారికి నీభూమిని రోడ్డుకు ఇయ్యాలని వారిని ఆపకుండా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పాడని ఆవేదన చెందాడు. సర్వేయార్ కూడా అప్లికేషన్ పెట్టుకుని తాసిల్దార్ కు సమర్పించానని అయినా కూడా తన మాటలేవి పట్టించుకోకుండా ఎస్సై ఆధారాలు ఏవి లేని సహకరిస్తూ తనను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అన్నాడు. నీవు కూడా డబ్బులు ఇస్తే ఆలోచించి నీకు న్యాయం చేస్తానని అన్నాడని తనకు తన కుటుంబానికి జిల్లా ఎస్పీ,న్యాయం చేయాలని బాధితుడు కోరుతున్నాడు.





తెలంగాణ ప్రభుత్వము

జిల్లా : రాజన్నసిరిసిల్ల — డివిజన్: సిరిసిల్ల
మండలం : కోనరావు పేట — గ్రామం: నిమ్మ పల్లి

వ్యవసాయ భూమి వివరములు — తేది: 10-04-2018

| క్ర.సం. | సర్వేనెం./ సబ్ డివిజన్ నెం. | విస్తీర్ణము ఎ. గు. | భూమి పొందిన పద్ధతి | రిమార్కులు | తహసీల్దార్ సంతకం |
|---|---|---|---|---|---|
| 1. | 234అ/B | 1.1500 | అనువంశికము | పట్టా | [signature] |
| 2. | 234ఆ/C | 1.0300 | అనువంశికము | పట్టా | [signature] |
| 3. | 234ఇ/A | 1.1900 | అనువంశికము | పట్టా | [signature] |
| 4. | 246/B | 0.2200 | అనువంశికము | పట్టా | [signature] |
| 5. | 253ఇ/B | 0.2800 | అనువంశికము | పట్టా | [signature] |

# కేపీఎల్ 5 విజేతగా యంగ్ ఫైటర్స్

**ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో క్రీడ పోటీలు**




**శంకరపట్నం, జూన్ 30 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని కేశవపట్నం పాఠశాల హైస్కూల్ మైదానంలో నిర్వహించినటువంటి కేశవపట్నం ప్రీమియర్ లీగ్ 5 విజేతగా యంగ్ ఫైటర్స్ రన్నర్పుగా క్లాసిక్ వారియర్స్ నిలిచాయి సుమారు 30 రోజులపాటు సాగిన క్రికెట్ టోర్నమెంట్లో ఆదివారం రోజు ఫైనల్ మ్యాచ్ జరగగా ఇట్టి మ్యాచ్ స్పాన్సర్ గా విజేతలకు కేశపట్నం,ఎంపీటీసీ 2 ఏనుగుల అనిల్ గారు ట్రోఫీలు స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేశపట్నం,ఎస్సై లక్ష్మారెడ్డి వచ్చి యువకులు మత్తు పదార్థాలకు,దూరంగా ఉండాలని క్రీడ భావాన్ని పెంపొందించుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు గాజుల శ్రీనివాస్ వంగోజు సంపత్, పూరెల్ల ప్రశాంత్, బొంగోని మధుకర్, బీసీ సంఘం మండల అధ్యక్షులు బొంగోని అభిలాష్ గౌడ్, ఆదర్శ యూత్ అధ్యక్షుడు చెరుకు శివకుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు

# కవ్వింపు చర్యలతో మానసిక క్షోభకు గురిచేస్తుండ్రూ

**– వ్యక్తిగతంగా అందజేయాల్సిన నోటీస్ సోషల్ మీడియాలో చక్కర్లు**

**రామగిరి, జూన్ 30 (ప్రజాజ్యోతి) :** కవ్వింపు చర్యలతో సింగరేణి అధికారులు మానసిక క్షోభకు గురిచేస్తుండ్రనీ ఔట్ సోర్సింగ్ సెక్యూరిటీ గార్డు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఆర్జీ–3 ఏరియాలో ఎస్ అండ్ పీసీ ఔట్ సోర్సింగ్ సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్న బూరుగు సదానందం ఈనెల 29న (శనివారం) 3వ షిఫ్టుల్లో విధులు నిర్వహిస్తున్నప్పుడు కేబుల్ చోరీ జరిగినట్లు గుర్తించిన అధికారులు, తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత ఔట్సోర్సింగ్ కాంట్రాక్టర్కు వ్యక్తిగతంగా అందజేయాల్సిన నోటీసు, అవుట్సోర్సింగ్ సెక్యూరిటీ గార్డుల వాట్సప్ గ్రూపులో ఆదివారం రాత్రి చెక్కర్లు కొట్టింది. దీంతో నోటీసుని వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేసి, తన వ్యక్తత్వాన్ని అభాసుపాలు చేయాలనీ, ఉద్దేశపూర్వకంగానే కవ్వింపు చర్యలకు పాల్పడి, తనను మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని బూరుగు సదానందం తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. అవుట్సోర్సింగ్ సెక్యూరిటీ గార్డు విధులు నిర్వహిస్తున్న నేపథ్యంలో చోరీ జరిగితే సెక్యూరిటీ గార్డుపై చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత ఔట్సోర్సింగ్ కాంట్రాక్టరుకు నోటీసులు అందజేయాల్సి ఉండగా, వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేయడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని, ఇదంతా సింగరేణి అధికారులకు తెలిసే జరిగిందని సదానందం అనుమానాలు వ్యక్తం చేస్తున్నాడు. అధికారులు వ్యక్తిగతంగా అందజేయాల్సిన నోటీసులను సింగరేణి సెక్యూరిటీ నియమ నిబంధనలకు విరుద్ధంగా సోషల్ మీడియాలో ప్రచారం చేసినవారిపై, చిరు ఉద్యోగులపై కవ్వింపు చర్యలకు పాల్పడిన వారిపై ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోని, మరల ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా తగిన కార్యచరణ తీసుకోవాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.



THE SINGARENI COLLIERIES COMPANY LIMITED
(A Govt. Company)
S & PC DEPARTMENT: RAMAGUNDAM-3 DIVISION
Date: 30/06/2024

Sub:- Theft of 24 mtrs of 75sqmm Idle cable at CC-11 - Reg.

With reference to the above purchase order, supply of Outsourced Security Guards contract was awarded to you for protecting Company's property.

On 29-06-2024 in 3rd shift, Sri. Burugu Sadanandam S/o Satyanarayana ... your security guard was engaged to protect the company property at CC-11 check post. It was found negligence while on duty of the above security guard resulting 24 mtrs of 75sqmm Idle cable approximate cost of Rs.20,000/- was cut and stolen away by unknown culprits.

In view of the above, you are hereby advised to submit your explanation on the above case within 07 days of the receipt of the letter. You are also informed that further action and the penalty will be imposed as per order terms.

Further, you are advise to instruct your personnel to be more careful while on duty and perform their duty effectively and efficiently.

Area Security Officer,
S&PC, RG.3 Area.

# ప్రధాని మోదీ "మన్ కీ బాత్" వీక్షించిన బిజెపి శ్రేణులు

**జమ్మికుంట, జూన్30( ప్రజా జ్యోతి):** దేశంలో ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ ముచ్చటగా మూడోసారి ప్రధానిగా భాధ్యతలు చేపట్టిన తరువాత తొలి సారిగా మోదీ "మన్ కీ బాత్" లో దేశ ప్రజలను ఉద్దేశించి ఆదివారం మాట్లాడారు.కార్యక్రమం ప్రారంభంలో ఆయన ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికలను ప్రస్తావించారు. మన రాజ్యాంగం, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలపై తమకున్న అచంచల విశ్వాసాన్ని పునరుద్ఘాటించినందుకు దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాని.. 2024 ఎన్నికలు ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్నికలు.. ఇంత పెద్ద ఎన్నికలు ఏ దేశంలోనూ జరగలేదన్నారు.అనంతరం ఆయన చరిత్ర గురించి మాట్లాడుతూ.. 'హూల్ దే' గురించి చెప్పారు.. ఈ కార్యక్రమాన్ని ఇల్లందకుంట మండల కేంద్రంలో నల్లా దేవేందర్ రెడ్డి గృహంలో కార్యకర్తలతో కలిసి బీజేపీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి విక్షించారు..అనంతరం మొక్కలు నాటారు..ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు కంకణాల రవీందర్ రెడ్డి, శక్తి కేంద్ర ఇన్చార్జి తాడిగొప్పుల రమేష్, బూత్ అధ్యక్షుడు చదువు సాయి రెడ్డి, మాజీ సర్పంచ్ రమణాచారి, నల్లా దేవేందర్ రెడ్డి, ఒద్దుల దేవేందర్, ఓదెలు, శ్రీకాంత్, వికాస్ పాల్గొన్నారు



# మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది





## బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దుబార శ్రీనివాస్ అన్నారు. ఆదివారం కరీంనగర్ లక్ష్మి నగర్ లోని బిజెపి శ్రేణులు ప్రధానమంత్రి మన్ కి బాత్ ప్రోగ్రాం వీక్షించి, శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ ను పురస్కరించుకొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన దూబల శ్రీనివాస్ మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రధాని మోదీ 111 వ మన్ కీ బాత్ లో ఎన్నో ముఖ్యమైన అంశాలను ప్రస్తావించారన్నారు. ప్రధానంగా పర్యావరణం, యోగ కు సంబంధించిన విషయాలపై ప్రజలకు తగిన దిశానిర్దేశం చేశారన్నారు. ముఖ్యంగా పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అమ్మ పేరుతో ఒక ముక్క నాటే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ చేపట్టాలని ప్రధానమంత్రి మోడీ పిలుపునిచ్చారని ఆయన తెలిపారు. యోగా నేడు అంతర్జాతీయ ఖ్యాతిని సంపాదించిందని, దేశ ప్రజలతోపాటు ప్రపంచ దేశాలు కూడా యోగాను నిత్యజీవితంలో అలవాటుగా మార్చుకున్నయన్నారు. యోగా అభ్యాసం వల్ల జీవనశైలిలో అనేక మార్పులు వస్తాయని, ఆరోగ్యకరమైన జీవితానికి యోగా ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి నాయకులు గుంజేటి శివకుమార్, అవదుర్తి శ్రీనివాస్, శశికాంత్, కిషోర్, కిరణ్, సాయి, సత్యం, అజయ్, గణేష్, రాము, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల శ్రమదానం

**శంకరపట్నం, జూన్ 30 (ప్రజా జ్యోతి):**




మండల కేంద్రం కేశవపట్నం లోని ఆదివారం, ఆర్టీసీ బస్టాండ్ ఆటో యూనియన్, అంబేద్కర్ చౌరస్తా కేశవ ఆటో యూనియన్లు సంయుక్తంగా కేశవపట్నం రహదారిపై పంపు లైన్ల కోసం తవ్వి వదిలిపెట్టిన కాలువల వలన టు, త్రీ, ఫోర్ వీలర్ వాహనాలకు కలుగుతున్న ఇబ్బందితో ఆటో డ్రైవర్లు సుంకరి కిషోర్, ముజ్జు ల సౌజన్యంతో సిమెంటు, కంకర, ఇసుకతో రోడ్డుపై ఏర్పడిన పూడ్చి ఆరు. గత ఐదేళ్ల పాలనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన గ్రామపంచాయతీ పాలక వర్గంలోను ఇలాంటి కార్యక్రమం చేశారు, ఈనాటి ప్రత్యేక అధికారుల పాలనను సైతం చూసి ఎవరో వస్తారు ఏదో చేస్తారని ఆశించక అంబేద్కర్ చౌరస్తా నుండి జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల వరకు మళ్లీ ఒకసారి ఆ కాలువలను పూడ్చామమని ఆటో డ్రైవర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుంకరి కిషోర్, దొమ్మటి వెంకటస్వామి, పరమేశ్వర్, గడ్డం శ్రీకాంత్, రషీద్ బస్టాండ్ యూనియన్ సభ్యుడు, ముజ్జు తదితరులు పాల్గొన్నారు.

# వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గోవుల సంరక్షణకు విరాళం అందజేత

**సుల్తానాబాద్ జూన్ 30 (ప్రజా జ్యోతి)**

సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గోవుల సంరక్షణ కోసంవిరాళం అందజేశారు. ఆదివారం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని మార్కండేయ కాలనీ లోని శ్రీ ధర్మశాస్త్ర గోశాలకు విరాళం అందజేసి మరొసారి వాకర్స్ మానవత్వాన్ని నిరూపించుకున్నారు. మూగజీవాలైన గోమాతలు ఎండలో ఎండుతూ వర్షంలో తడుస్తున్నాయని వాటికి గోశాల నిర్వాహకులు రేకుల షెడ్డు నిర్మాణం చేపట్టారు. రేకుల షెడ్డు నిర్మా ణం లో భాగంగా తమవంతు సహకారంగా సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వాకర్ ఆధ్వర్యంలో షెడ్డు నిర్మాణానికి వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మంద శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ డాక్టర్ ఐల రమేష్,చొప్పరి సుమన్ వాకర్స్ తో కలిసి పదివేల రూపాయల విరాళాన్ని గోషాల నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా గోశాల నిర్వాహకులు బండారి సూర్య వాకర్ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి భాస్కర్,సాదుల సుగుణాకర్, పల్ల సురేష్,కామని వెంకటేశం,



శ్రీకాంత్,మల్లేశం,కొలిపాక రవి,ఉల్లంగుల శ్రీనివాస్, కొమరవెల్లి శ్రీనివాస్, కాశీం సుంకవేణు,రామచంద్రం,రామకృష్ణప్రశాంత్, నల్ల మధు సోడా శ్రీను, ప్రభాకర్,ఎల్లయ్య, సామల విద్యాసాగర్, తోపాటు అధిక సంఖ్యలో వాకర్స్ పాల్గొన్నారు.


# ప్రైవేటీకరణ పై టీబీజీకేస్ దే ద్వంద్వ వైఖరి

### నాలుగు బొగ్గు బ్లాకులు సింగరేణి దక్కేలా కృషి చేస్తాం

### ఐఎన్టీయూసీ నాయకులు నరసింహారెడ్డి,ధర్మపురి

**గోదావరిఖని , జూన్ 30, (ప్రజాజ్యోతి)**

సింగరేణి ప్రైవేటీకరణ పై టీబీజీకేఎస్ నాయకులు ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నారని ఐఎన్టీయూసీ నాయకులు నరసింహారెడ్డి ధర్మపురి ఆరోపించారు. ఆదివారం గోదావరిఖని జనక్ భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 2015లో కేంద్రం ప్రవేశపెట్టిన ఎం ఎం డి ఆర్ చట్టానికి మద్దతు పలికిన టిఆర్ఎస్ పార్టీ ఇప్పుడు కొత్తగా ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. అధికారం ఉన్నప్పుడు ఒకలా అధికారం కోల్పోయిన తర్వాత మరోలా మాట్లాడుతూ టీబీజీకేస్ నాయకులు కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. టి ఆర్ ఎస్ అధికారంలో ఉన్న పదిఏళ్ల లో సింగరేణి ని నిర్వీర్యం చేసి అప్పులపాలు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం కార్మికులకు వేతనాలు ఇవ్వలేని పరిస్థితికి సింగరేణి తీసుకొచ్చారని,ఇప్పుడు సింగరేణి పై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని మండి పడ్డారు. బొగ్గు బ్లాక్ ల వేలాన్ని ఆపాలని ఇప్పటికే తాము కేంద్ర బొగ్గు గనుల శాఖామంత్రిని కలిసామని, త్వరలో ముఖ్యమంత్రి చే కేంద్రంపై ఒత్తిడి తెచ్చి సింగరేణి వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అవసరమైతే అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని తాము ప్రైవేటీకరణ వ్యతిరేకంగా పోరాటం చేస్తామని తేల్చి చెప్పారు.సింగరేణి యాజమాన్యం మాత్రం ఉత్పత్తికి ప్రాధాన్యత ఇస్తూ కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిందని ఆక్షేపించారు .ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి రక్షణతో కూడిన ఉత్పత్తితోపాటు కార్మికుల సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. విలేకరుల ఈ సమావేశంలో నాయకులు లక్ష్మీపతి గౌడ్, సదానందం, టైసన్ శ్రీనివాస్ ,గడ్డం వెంకటేశ్వర్లు ,జగన్ ,దాస్ ,మల్లికార్జున్ పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం




**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి(ప్రజా జ్యోతి):** రాజన్న సిరిసిల్ల వేములవాడ పట్టణంలోని గీత విద్యాలయంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం (1998-1999 %బాజ% బ్యాచ్) ఆదివారం మహదేవ్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులందరూ కుటుంబ సభ్యులతో కలిసి ఉపాధ్యాయులను సన్మానించి సత్కరించారు. పాఠశాలలో ఆనాటి జరిగిన స్మృతులను నెమరు వేసుకుంటూ,ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకొని అందరి బాగోగులను అడిగి తెలుసుకున్నారు.పూర్వ విద్యార్థుల కలయికతో పండగ వాతావరణం నెలకొంది.ముందుగా గీత విద్యా సంస్థల కరస్పాండెంట్ ఆయాచితుల రాంప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.25 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆశీస్సులతో చల్లగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని ఆన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్,భాను ప్రకాష్,విద్యార్థులు సీఐ (ఆర్)సంపత్ కుమార్, వేములవాడ మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్,లయన్స్ క్లబ్ వేములవాడ పట్టణ అధ్యక్షుడు కట్కం శ్రీనివాస్, కీర్తి కిషోర్ కుమార్, రైకన్నపేట క్రాంతి కుమార్, మల్యాల ఉపేందర్, పండుగ తిరుపతి, పిట్టల మధు, రాజేంద్రప్రసాద్,నరేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి,కనుకయ్య, బండారి అనిల్ కుమార్, దైత సతీష్ కుమార్, సుమ,సంధ్య,వరలక్ష్మి,సునీత,పూర్వ విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**జమ్మికుంట, జూన్30( ప్రజా జ్యోతి):**

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడవసారి ఏర్పడిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మనకి బాత్ కార్యక్రమం లో పాల్గొన్నారు..ప్రపంచంలో ప్రాణ వాయువుకు వెలగట్టలేనివి చెట్లేనని, వాటిని కాపాడడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని, చెట్లను పెంచే బాధ్యత బిజెపి కార్యకర్తలుగా ముందుండాలని ప్రధాని పిలుపునిచ్చారు..ప్రపంచ దేశాలు యోగ పై భారత్ వైపు చూపుతున్నాయని,భారత్ లో నిరుద్యోగం లేకుండా మేకిన్ ఇండియా పేరుతో ఉపాధి చూపిస్తూ వ్యర్థ పదార్థాలతో బయో టెక్నాలజీ వ్యవస్థను రూపొందించాలని భారత ప్రజల ఉద్దేశించి ప్రసంగించారు.. నరేంద్ర మోడీ మంకీ బాత్ కార్యక్రమాన్ని జమ్మికుంట బీజేపీ నాయకులు మోత్కులగూడెం లో వీక్షించారు..ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, పోలింగ్ అధ్యక్షుడు పొన్నగంటి రవి, కైలాసకో టీ గణేష్, ఆకుల పోచయ్య, చంద మహేందర్, చిట్టి బుచ్చన్న, పొన్నగంటి ప్రశాంత్, మల్లయ్య, సిరియాల విజయ్, భువనగిరి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



# 6 నుండి అమ్మవారి శాకంబరీ నవరాత్రులు





**దుర్గాభవానీ అమ్మవారు. శాకంబరీ ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరిస్తున్న పురాణం మహేశ్వర శర్మ**

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** ఆషాడ మాసం సందర్భంగా కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో ఈనెల 6 నుండి 21వరకు ఆషాడ శాకంబరీ నవరాత్రోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మాధికారి, వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ తెలిపారు. శాకంబరీ ఉత్సవాలలో భాగంగా 5వ తేదీ ఆమావాస్య సందర్భంగా ఉదయం 6గంటలకు దుర్గాభవానీ అమ్మవారికి ఫలపంచామృతాభిషేకం, విశేష అభిషేకం. ప్రత్యేక పూజలు, విశేష హారతులు, ధ్వజారోహణ కార్యక్రమాలు జరుగుతాయని ఆయన తెలిపారు. 6వ తీది శనివారం 8గంటలకు శాకాంబరీ కలశ స్థాపన, పుదీనా మాలలతో అమ్మవారికి అలంకరణ. 7వ తేది ఆదివారం దొండకాయల మాలలతో అలంకరణ, 8వ తేది సోమవారం క్యాప్సికమ్ మాలలతో అలంకరణ. 9వ తేది మంగళవారం కరివేపాకు మాలలతో అలంకరణ, 10వ తేది బుధవారం వంకాయ మాలలతో అలంకరణ, 11వ తేదీ గురువారం కాకరకాయ మాలలతో అలంకరణ, 12వ తేదీ శుక్రవారం నిమ్మకాయల మాలలతో అలకంరణ, 13వ తేదీ శనివారం క్యారెట్ మాలలతో అలంకరణ, 14వ తేదీ ఆదివారం ఆలుగడ్డ, కరివేపాకు మాలలతో అలంకరణ, 15వ తేది సోమవారం చామగడ్డ మాలలతో అలంకరణ, 16వ తేది మంగళవారం ఆలుచింతల మాలలతో అలంకరణ, 17వ తేది బుధవారం గోరుచిక్కుడు కాయ మాలలతో అలంకరణ, 18వ తీది గురువారం గుండు దోసకాయ మాలలతో అలంకరణ, 19వ తేది శుక్రమారం నిమ్మకాయల మాలలతో అలకంరణ, 20వ తేది శనివారం బెండకాయల మాలలతో అలంకరణ, 21 ఆదివారం గురుపౌర్ణమి సందర్భంగా ఉదయం వ్యాసపూజ, చండీహోమం, మహాపూర్ణహుతి, సాయంత్రం పౌర్ణమి పూజ, అమ్మవారికి పల్లకి, ఉయ్యాల సేవ, సహస్రదీపాలంకరణ, 54 రకాల కూరగాయల మాలల అలంకరణలో దుర్గాభవానీ అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారని ఆయన తెలిపారు. భక్తులు ఈ ఉత్సావాలల్లో పాల్గోని అమ్మవారి కృపాకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

# ఆర్జీ-3, ఏపీఏ ఏరియాల బీఏమ్మెస్ నూతన కమిటీ నియామకం


**- ఆర్జీ-3, ఏపీఏ ఏరియా ఉపాధ్యక్షులుగా అరుకాల ప్రసాద్, కార్యదర్శిగా రౌతు రమేష్**





**రామగిరి, జూన్ 30 (ప్రజాజ్యోతి) :** శనివారం సెంటినరీకాలనీలోనీ రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలోనీ క్లబ్ లో ఏర్పాటు చేసిన ఆర్జీ-3 ఏరియా జనరల్ బాడీ సమావేశంలో ఆర్జీ-3, ఏపీఏ ఏరియాల బీఏమ్మెస్ నూతన కమిటీనీ ప్రకటించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య సమక్షంలో, అఖిల భారతీయ ఖధాన్ మజ్దూర్ సంఘ్ బిఎంఎస్ ఆడిటర్ మండ రమాకాంత్ ఎన్నికల అధికారిగా వ్యవహరించి ఆర్జీ-3, ఏపీఏ ఏరియా నూతన కమిటీని ప్రకటించారు. ఏరియా ఉపాధ్యక్షులుగా అరుకాల ప్రసాద్, ఏరియా కార్యదర్శిగా రౌతు రమేష్, సంయుక్త కార్యదర్శులుగా ఒసిపి-2 ఈపీ ఆపరేటర్ విద్యాసాగర్, ఎలక్ట్రిషన్ ఏఎల్పి బండారి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా గాలి.వర రాజా ప్రసాద్, ఏ.వెంకటేశ్వర్లు, క్యాతం.మల్లికార్జున్, ట్రెజరర్, ఆఫీస్ సెక్రటరీగా మామిడి స్వామిలు ఎన్నికైనట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బూర్ల లక్ష్మీనారాయణ, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్, కేంద్ర ట్రెజరర్ పొన్నమనేని వేణుగోపాలరావు, కేంద్ర ఉపాధ్యక్షులు వై.సారంగపాణి, అఖిలభారత కార్మిక మైనింగ్ సంఘ్ మహిళా ప్రతినిధి ఎరవెల్లి.రాణి, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధరణిలో భూ సమస్యలు పరిష్కారానికి రెవెన్యూ తాసిల్దార్ సిబ్బంది ఆదివారం నాడు విధులు నిర్వహిస్తున్నారు



**శంకరపట్నం, జూన్ 30 (ప్రజా జ్యోతి)**

ధరణిలో భూ సమస్యల పరిష్కారానికి శంకరపట్నం తాసిల్దార్ అనుపమ రావు రెవెన్యూ,సిబ్బంది ఆదివారం ధరణి లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకున్న రైతులకు దరఖాస్తులోని ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం తెలుసుకొని ధరణిలోని భూ సమస్యకు కావలసిన పత్రాలను పరిశీలించి తరువాత,భూమికి సంబంధించిన పత్రాలను జత చేసి పై అధికారులు పంపించు ధరణి లోని భూ సమస్యలను శనివారం కలెక్టరేట్ లో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించిన విషయం పాఠకులకు విధితమే ధరణిలోని భూ సమస్యల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పరిమళ సత్పతి ఆదేశాల మేరకు ఆదివారం కూడా తాసిల్దార్ అనుపమ రావు రెవెన్యూ సిబ్బంది విధులకు హాజరై ధరణిలోని భూ సమస్యలను పరిష్కారానికి భూములకు సంబంధించిన ప్రభుత్వ రికార్డులను రైతుల దగ్గర ఉన్న రికార్డులను పరిశీలించి ధరణిలోని భూ సమస్యలను పై అధికారులకు నివేదిక సమర్పించి ధరణిలోని భూ,సమస్యను త్వరగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ ఖో ఖో దినోత్సవం

**సుల్తానాబాద్ జూన్ 30 (ప్రజా జ్యోతి)**

సుల్తానాబాద్ తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణంలోని ఖేలో ఇండియా ఖో ఖో సెంటర్ లో ఆదివారం అంతర్జాతీయ ఖో ఖో దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను జాతీయ సీనియర్ ఖో ఖో క్రీడాకారుడు బైరగోని రవీందర్ గౌడ్ కట్ చేసి క్రీడాకారులకు అంతర్జాతీయ ఖోఖో దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుల్తానాబాద్ ఖోఖో క్రీడకు పుట్టినిల్లు అని ఉమ్మడి కరీంనగర్ జిల్లా కు అంతర్జాతీయ ఖ్యాతిని తీసుకొచ్చిన ఘనత సుల్తానాబాదే దక్కిందన్నారు. 2036 లో భారత్ ఆతిథ్యమివ్వనున్న ఒలంపిక్స్ లో ఖోఖో క్రీడకు చోటు దక్కడం గర్వకారణం అన్నారు. అనంతరం ఆయన కిలో ఇండియా ఖో ఖో సెంటర్ కోచ్, మాజీ భారత కోకో జట్టు క్రీడాకారుడు గెల్లు మధుకర్ యాదవ్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. క్రీడాకాలకు స్వీట్లు పంచి పంపినీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో జాతీయ సీనియర్ ఖో ఖో క్రీడాకారులు సిలివేరి మహేందర్, ఎక్బాల్, ఫిజికల్ డైరెక్టర్ ప్రణయ్, గజబింకార్ పవన్ తో పాటు క్రీడాకారులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ప్రవేట్ పాఠశాల యాజమాన్యం, మండల విద్యాధికారి తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

## సామాజిక కార్యకర్త - గట్టు సాయి రాం

**జమ్మికుంట,జూన్30( ప్రజా జ్యోతి):**

జమ్మికుంట పట్టణంలోని విద్యోదయ పాఠశాల యాజమాన్యం తో పాటు, జమ్మికుంట మండల విద్యాధికారి తనపై ఆధారాలు లేని తప్పుడు ఆరోపణలు సృష్టించి చేస్తున్నారని సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం ఒక ప్రకటన లో తెలిపారు.. ఈ సందర్భంగా సాయి రాం మాట్లాడుతూ జమ్మికుంట లోని విద్యోదయ పాఠశాల పై ఎలాంటి పర్మిషన్లు లేకుండా సిబిఎస్ సిలబస్ విద్యా బోధన చేస్తున్నామని హోల్డింగ్స్, ప్రకటనలు చేస్తున్నారని మండల విద్యాధికారికి ఫిర్యాదు చేయగా తను పట్టించుకోక పోగా ప్రైవేటు విద్యా సంస్థలతో కుమ్మక్కై తన మీద నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని ఆరోపణ చేశారు.. దమ్ముంటే ఆధారాలతో జమ్మికుంట గాంధీ చౌరస్తా వద్దకు వచ్చి నిరూపించాలి లేనట్లయితే పాఠశాల యాజమాన్యం ఎలాంటి అక్రమ దందాలు నడిపిస్తున్నారో, మండల విద్యాధికారి ఎలాంటి అక్రమాలకు పాల్పడుతున్నాడో పూర్తి ఆధారాలతో తను నిరూపిస్తా అని హెచ్చరించాడు.. బాధ్యతాయుతమైన ఉద్యోగాన్ని పక్కన పెట్టి పేద ప్రజల వద్ద నుండి పెద్ద మొత్తంలో అక్రమంగా ఫీజులు వసూలు చేస్తూన్నా పట్టించుకోకుండ తనకు ఏమి సంబంధం లేదని నిమ్మకు నిరేతనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. .ఈ విషయం పైన ఇలాగే కొనసాగితే కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తానని అన్నారు.. జిల్లా ఉన్నత అధికారులు పాఠశాలపై మండల విద్యాధికారి పై చట్టపరమైన చర్యలు తీసుకుని పాఠశాలలను సీజ్ అయ్యే వరకు అధికారులకు పిర్యాదు చేస్తా అని తెలిపారు..

